
# మినీకథలు

సెలవు రోజు ఉదయం పాలవాడు రాకపోయేసరికి గృహస్థు పాట్లు మొదలు. పాలకోసం రోడ్డునపడ్డా. ఉదయాన్నే మైకులో ప్రకటనలు వినిపించేసరికి చికాకనిపించింది. కాన్వెంటు



ముందు పెద్దహోర్డింగ్‌పై నిరోధ్ ఎక్స్‌ప్రెస్ యిక్ మెంట్ చూసి నలుగురు పిల్లలు "ఆనందానికి నిరోధ్ వాడండి" అని పెద్దగా చదివి "నిరోధ్ అంటే మనం వూదుకునే బుడగలేగా-అవి వూదుకుంటే ఆనందంగా వుంటామని అర్థం" అని అనుకుంటూవుంటే వాళ్ళ సమన్వయానికి నవ్వుకుంటూ వెళ్ళా.

తంటాలుపడి పాలు తెచ్చియిచ్చి వెనక్కు చూసేప్పటికి, పేపరు వాడు వాకిట్లో పేపరు విసిరేసి వెళ్తున్నాడు. నీకూ లేటయిందా అని మనసులోనే తిట్టుకుని పేపరు తిరగేస్తుంటే ప్రకటనలు, అభినందన అనుబంధాలు, సంస్మరణ అనుబంధాలు చూసి వార్త లెక్కడున్నాయా అని వెతుకుతున్నా.

అప్పటివరకూ భక్తి గేయాల పేరిట శాస్త్రీయం, అశాస్త్రీయం జోడించి వేసే సినిమా పాటలు, ఉద్యోగ వార్తలు, విచిత్ర వార్తలు, సంక్షేమ వార్తలు వగయిరా తర్వాత హిందీ వార్తలు రాగానే అర్థం కావని మా అయిదేళ్ళ చందన స్టేషన్ మార్చింది.

## ఇది ప్రకటనల యుగం

### పుల్లూర్షమూడి కృపాచారి

పేపరులో లీనమైవున్నా. ఐదునిముషాల తర్వాత అకస్మాత్తుగా మా చందన వచ్చి "నాన్నా! మనం ఆనందంగా వుంటున్నామా. లేదా?" అనంటే-'ఏమ్మా' అని ప్రశ్నార్థకంగా కళ్ళజోడు సవరించుకున్నా. "అది కాదు నాన్నా రేడియోలో ఆనందానికి లూపు వాడమంటున్నారు. మనందరం లూపు వాడదాం నాన్నా ఆనందంగా వుండొద్దూ" అని గుక్క తిప్పుకోకుండా అమాయకంగా అంది. ఆ మాటకి అవాక్కయి ఏం సమాధానం చెప్పాలో తోచక చూస్తును కదా యిల్లాలు తుఫానులా "ఈ కాఫీ పొడి బాగోలేదు. నిన్న సినిమాలో చూపెట్టిన ఇన్‌స్టాంట్ కాఫీ పట్రండి" అంటూ కప్పు అందించింది. వేడి కాఫీ వాలికి వేళ్ళు చుర్రుమన్నాయి. 'ఇది ప్రకటనల యుగం' అనుకుని సెగలు కక్కుతున్న కాఫీ కప్పు నేపు చూశా.

---

కోనసీమ పేరు చెపితే కొబ్బరి బొండాలు గుర్తొస్తాయి.

అక్కడి అంబాజీపేట పనసపళ్ళకు ప్రసిద్ధి.

హైదరాబాదులో అనాబ్ షాహి ద్రాక్ష కాయ చౌక.

విజయనగరం మామిడి తాండ్రకీ. తాపేశ్వరం కాజాలకీ, బందరుమిఠాయికి..ఇలా చెప్పుకొంటూ పోతే ప్రసిద్ధస్థలాలుచాలా వుంటాయి. "ఫలానా చోటకు వెళ్తున్నాను అంటే-అక్కడ్నుంచి ఫలానాది తెచ్చిపెడుదూ" అని తెలిసినవాళ్ళు పురమాయించడం పరిపాటి. కాశీలో గాడిద గుడ్డు తేరగా వస్తుందంటే తెచ్చిపెట్టమనే వాళ్ళు సుఖంగానే వుంటారు. కాని, తెచ్చేవాళ్ళకు కాళ్ళ నొప్పులు, చేతి చమురు తప్పవు. కర్మకాలి, నాది ఊళ్ళు తిరిగే ఉద్యోగం గనుక ఇలాంటి బేరాలు నాకు తరచు తగుల్తుంటాయి; కాని నావల్ల కాదని నిర్మొహమాటంగా చెప్పేస్తుంటాను. కారణం నేనెక్కడికెళ్ళినా తరుగే- ఏంచేసినా తరుగే....మిత్రులందరూ నాకు ఆప్యాయంగా యిచ్చిన బిరుదు- "తరుగు".

సినిమాకి వెళ్తే మా మిత్రులెవరూ 'క్యూ'లో నా వెనక మాత్రం నిల్చోరు—నా వరకు వచ్చేసరికి టికెట్లు గ్యారంటీగా అయిపోతాయని వాళ్ళకి గట్టి నమ్మకం.

'రమ్మీ' ఆడుతుంటే—నాది 'కార్డు షో' అని ప్రకటించినా మిత్రులు కౌంట్ నిర్భయంగా ఆడి నెగ్గేస్తారు. ఆ ఒక్క ముక్క నాకు రాదని వాళ్ళ ధీమా.

నేను లాటరీ టిక్కెట్టు కొంటే ఆ నంబరు దగ్గర్లోవుండే టిక్కెట్లు ఎవరూ కొనరు—ఆ ప్రాంతానికి జ్యేష్ఠాదేవి తప్ప భాగ్యలక్ష్మి రాదని వాళ్ళ విశ్వాసం.

మంచి ప్రోగ్రాం పెట్టుకున్నప్పుడు కరెంటు ఫెయిలయితే మిత్రులనే మొదటి మాట—"తరుగు కాలు పెట్టివుంటాడు."

నా మార్కుల లిస్టు రాగానేమిత్రులంతా ఎగబడిచూస్తారు. జోళ్ళ ధరల్లా ఒకటో అరో తక్కువొచ్చి క్లాసు తప్పడం తథ్యం.

ఇంటి పేరు కస్తూరి వారు,ఇంట్లో గబ్బిలాల కంపు అని.. పేరు 'విజయ్' అయినా పని అంతా తరుగేనని నా జీవితం నుంచి ఇలా ఎన్నయినా చెప్పుకోవచ్చు. అందుచేత నా తరుగు మిగతా వాళ్ళకు సంక్రమిస్తుందనే భయంతో నేనెవరికీ ఏమీ తీసుకొచ్చే మొగమాటాలకు పోను. కాని ఈ మాట చెపితే మా అమ్మ